గంగాభవానీశతకము

ఇయ్యది,

శ్రీరాజా వత్సవాయ తిమ్మజగపతిమహారాజులుగారి

రాజధానియగు

శ్రీమత్పీఠాపురకాపురస్థులైన

చల్లా కామకవిరాడ్బ్రహ్మయగారి కుమారుఁడు

కవిజనవిధేయుఁడు

వేంకటరామయ్యచే

రచియింపఁబడె.

కాకినాడ

శ్రీ సావిత్రీముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

1920

వెల రు 0—4—0.

శ్రీ

గంగాభవానీశతకము.

శా॥ శ్రీమద్విష్ణుపదాంబుజాతభవమై శ్రీగంగభూపాలనా
పేర్మిన్ సత్ప్రతిభాతరంగములచే విచ్చేయుచుండంగ సు
క్షేమంబొప్ప జటాకలాపమున నిక్షేపించుచుండుయీ
భూమిన్ మమ్ముంబ్రోవుగాత కరుణాపూర్ణాత్ముడై ప్రీతితోన్॥

శా॥ శ్రీజన్మాండదనిజస్వయంగ్రహణసచ్చిహ్నంబునన్యాంగినో
రోజాతాంకములందు శ్రీనుపదలోర్క్రీనంబుమాన్పింపనం
భోజాతాస్యఘునస్వయంగ్రహణమామోదింపగాజేసి త
ద్వ్యాజంబొప్పగజూపినప్పుహరి నిత్యంబున్ మముంబ్రోవుతన్॥

వినాయకప్రార్థన.

శా॥ శ్రీమద్గౌరిపయోధరాంచితపయస్స్నేహార్థమారుద్వయీ
సీమంజేరికుచంబునొక్కటికరత్వీష్టంబుగాపించుచున్
బేర్మిన్ రెండవదానిగ్రమున్ గుడుచుచున్ గ్రీడించులంబోదరుం
డామోదంబునసర్వసంపదల[illegible]యుంజేసిమమ్మేలుతన్॥ 3

సరస్వతిప్రార్థన.

శ్రీవాణీన్ శుకవాణిసర్వసుగుణశ్రేణీన్ ఘనశ్రోణిన్ స
ద్భావాతీతవిధాతరాణిసలికవార్తోల్లసద్వేణినిన్
తీర్ణన్ ప్రాంగణపడ్జమాదిస్వరయుగ్వీణాంచలత్పాణినిన్
భావింతున్ హృదిమైక్యకుచున్ విమలవాక్ప్రావీణ్యదానార్థమై॥

గంగాస్తవము.

శా॥ శ్రీలక్ష్మీవనితాధినాథపదసీరేజాతసంజాత స
చ్ఛీలాలంకృతపుణ్యగౌతమమునిశ్రేష్ఠాదిసంసేవనా
లోలత్వాశ్రితభూనివాతనిరతో [illegible]
వావాయంబుగగాంచి[illegible]నుక్తిర్వం[illegible]పశాచెచ్చెరన్॥ 5

ఉ॥ రంగదభంగమంగళతరంగజగజ్జనపాపభంగ స
త్సంగమనిత్యశోభితసుధాకరమౌళిమహాంతరంగ ని
స్సంగనిజాంబుయుక్తమునిచంచలభృంగదయాళ్వపాంగ యో
గంగమదీప్సితంబుకృపగన్గొనిదీర్ప వెసర్వపావనీ॥ 6

ఉ॥ అంగజవైరిపావన జటాంతరసంగమృదంగనిస్వనో
త్తుంగఝుకీరవాచరితదుస్తరభూధరభంగసత్వరి
ష్వంగసదాచలత్కులశవార్ధితరంగపరిష్కృతాంగ యో
గంగమదీప్సితంబుకృపగన్గొనిదీర్ప వెసర్వపావనీ॥ 7

ఉ॥ గంగభవాంబురాశిభవకల్మషనాశకభంగతీరభూ
సంగతవృక్షసంవసితసర్వపతంగసమస్తవేదవే
దాంగపురాణశాస్త్రవిదితాయతసద్గుణభూషితాంగ వి
గంగకృపారసంబుజిలుకన్ దిలకింపుచుప్రోవుమిత్తరిన్॥ 8

ఉ॥ [illegible] లో[illegible]ంగముల్
సింగిచు[illegible]రా[illegible]నరశేఖరముల్ [illegible]
యంగపమోధిగన్గొని[illegible]మున్ యుదుశేగిదోడ్కొనెన్
గంగమదీప్సితంబులనగానిపియంతకృపాతరంగిణీ॥ 9

ఉ॥ వారిజనాభపాదభవ వారిఝరీ త్వదమోఘవారిచే
వారిజగర్భనాథపరివారము వారిపితృప్రముఖ్యుల
వ్వారిగవారి వారుఘనపాపనిషక్తభవాబ్ధిదాటిర
వ్వారిపునాశకారిణి వారిగజాడుమపారసత్కృపన్॥ 10

గీ॥ శిరివెలయుచుండు శ్రీసదాశివునిమరిపి
గౌరికంటెను మిక్కిలి గౌరవంబు
సూటిగాజెందుటకు జజాజూటమందు
గ్రాలుగంగాభవాని మమ్మేలుగాత॥ 11

గీ॥ భూధరంబులువగులంగభూమివణక
గౌతమాదిమునీంద్రులు గనుగొనంగ
జలచరాదులతో మహామహాజలధిగలగ
గలసితివివార్ధి దివ్యగంగాభవానీ॥ 12

గీ॥ నీదుదర్శనమైనంతనెగడుముక్తి
స్పర్శచేతసమస్తపాపక్షయంబు
గలుగు సుస్నానఫలమునుదెలుపవశమె
కమలజునకైన దివ్యగంగాఫవానీ॥ 13

గీ॥ పాపపుంజంబులను యెంచిబట్టిమాడ
మాతృగమనంబు నతిఘోరమైదనర్చు
సతమదియు బాయునీ జలనస్నానమహిమ
ఘనతనొందినదివ్యగంగాభవానీ॥ 14

గీ॥ మాతృగమనాపహారియౌ మహిమనీకు
గలదు యితర నదీనదంబులకుగలదె
గాన నీదగుమహిమను గణనసేయ
గలరె యవ్వరైన దివ్యగంగాభవానీ॥ 15

గీ॥ తపము రేవా మహానదీతటమునందు
మరణమది జాహ్నవీతీరమందు జెల్లు
జెలగుదానంబు సత్కురుక్షేత్రమందు
గలవు నీయడనన్ని గంగాఫవానీ॥ 16

గీ॥ నీకుతీరంబు జేరుచు నెప్పుడు జనులు
కోరి జేసినపుణ్యముల్ కోటిగుణిత
మౌటచే కోటిఫలియను మహిమ వెలసె
కాదుతద్గ్రామమహిమగంగాభవానీ॥ 17

గీ॥ ఇపుడుభువిలోనజూడ ముక్తేశ్వరంబు
నీతటంబుననుండుటచేత నచట
జనులు క్షణముక్తి నొందుట సంభవించు
గాదు తద్గ్రామమహిమ గంగాభవానీ॥ 18

గీ॥ ధాత్రిలో గోవుపాదసుక్షేత్రమనుచు
జెప్పుచుందురు జనులు విశేషముగను
యదియు నీతీరవాసమహత్వమెన్న
గాదచటపాదమహిమ గంగాభవానీ॥ 19

గీ॥ రామపాదుకసుక్షేత్రరాజమునను
జనులు పుణ్యస్థలంబుగాగా వినికిజేతు
రదియు నీతీరవాసమహాత్మ్యమెన్న
గాదచట పాదమహిమ గంగాభవానీ॥ 20

గీ॥ అరయ సుక్షేత్రములు వినినంతవరకు
భేదనామంబులుగ జనుల్ బిలుత్రుగాని
సర్వమును నీదు తీరసంస్పర్శవలన
గలుగు మరిలేదు దివ్యగంగాభవానీ॥ 21

గీ॥ సప్తసాగరయాత్రగా సర్వజనులు
బోవుచుందురు సాగరంబొకటిగాదె
జలధిలో సప్తముఖములగలియనీవు
గలిగె తన్నామమిట్లు గంగాభవానీ॥ 22

గీ॥ అందులో నింద్రతీర్థంబు నాదిగాగ
తీర్థములుగలవు వాటికిదివ్యమహిమ
గలిగె నీతీరవాసంబు గనకయిలను
ఘనతగాంచినదివ్యగంగాభవానీ॥ 23

గీ॥ ఇంద్రుడాదిగసురలు నాయింద్రతీర్థ
మందు హయమేధమొనరించి యాత్మగల్గు
కోరికలుజెందిరదియు నీతీరమహిమ
గాదచట యజ్ఞమహిమ గంగాభవానీ॥ 24

గీ॥ మరియునట సోమతీర్థంబు బరగియుండె
నందు నిందునికై కశ్యపాదులెలమి
సోమపవనుల బ్రార్థించి సురలపతిని
గనిరదియు నీదుమహిమ గంగాభవానీ॥ 25

గీ॥ అగ్నితీర్థంబుగలదొకటందుసురలు
యజ్ఞములుజేసి కోరికలందిరందు
గ్రుంకినసుఖాతవరముల గేలినొసగు
గాననదినీదుమహిమ గంగాభవానీ॥ 26

గీ॥ ఆదిత్యతీర్థమొకటుండెనందునినుడు
దినదినమువచ్చి భవుని బ్రార్థించుచుండు
అందుగ్రుంకినఫలముల జెందుజనులు
గాననదినీదుమహిమ గంగాభవానీ॥ 27

గీ॥ జగతితుల్యామహానదీసంగమంబు
గలదచట గ్రుంకఫలములగణ్యమగును
జెల్పెదనుదానిమహిమను తేటపడగ
ఘనతనొందినదివ్యగంగాభవానీ॥ 28

గీ॥ అరయదక్షునిపుత్రికలందు నిరువ
దేడ్వురను కమలవైరికి నెలమి పెండ్లి
సేయరోహిణియందు విశేషమోహ
మలరి యితరులజూడమియలిగివారు॥ 29

గీ॥ తండ్రితోఁ జెప్ప శాపంబతండొసంగ
చంద్రుడు క్షయరోగియై సర్వదేహ
పీడనొందుచు విష్ణుని బ్రీతిమ్రొక్కి-
తనమహాపదదెల్ప నతండుపలికె॥ 30

గీ॥ చంద్రతుల్యామహానదీ సంగమమున
జలకమాడుచు లింగసంస్థాపనంబు
సేయ శాపంబువాసి సుక్షేమమగును
ఏనునచటనదా వసియింతుననియె॥ 31

గీ॥ భక్తిచేచంద్రుడటుసేయపరమదేహు
డగుచు కాంతలతోడనత్యంతసుఖము
లనుభవించుచునుండె మహాత్మ్యమీదె
గాదె తలపోయ దివ్యగంగాభవానీ॥ 32

గీ॥ హైమవతివీవశాంకరీ ఆదిశక్తి
అంబికామీశ్వరీ శివాయార్యవీవ
పార్వతీగౌరి గంగాభవాని వీవ
ఘనతనొందినదివ్యగంకాభవానీ॥ 33

గీ॥ నీవేగా అదిశక్తివి నిఖిలశక్తి
గణములకు మూలదుంపవై గణనకెక్కి-
యిపుడు గంగాదిదేవతవీవెగావె
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 34

సీ॥ భిన్ననామంబు రూపంబు భిన్నమహిమ
పీఠిఁదేదాల్చి భక్తుల భిన్నవాంచ
లొసగుచునుగాచుచుంటివీలోకమందు
గాన నీవాదిశక్తిగంగాభవానీ॥ 35

సీ॥ గాననిన్నిప్డు గంగాభవానియనుచు
చిలువగలిగెను నీవెట్టిభిన్నరూప
ములుధరించిన నిన్నట్టుబిలుత్రుజనని
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 36

సీ॥ సర్వలోక చరాచర జంతుసంఘ
సృష్టిసంస్థితిలయముల జేయుచున్న
సర్వశక్తిస్వరూపాదిశక్తివీవ
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 37

సీ॥ విష్ణుపాదంబునందుద్భవిల్లి హరుని
జటలవసియించి ముని వెంట జనుచుభువిని
పావనముసేయు గంగాధిదేవివీవు
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 38

సీ॥ మంగళతరంగములు నింగిబొంగిభూధ
రముల బేధించిజనుల సంరక్షణార్థ
మరుగుదెంచిన సర్వాత్మకాదిశక్తి
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 39

గీ॥ బ్రహ్మవిష్ణుమహేశ్వరుల్ ప్రబలమునులు
నీదుమహిమను వర్ణింప నేరరైరి
నేననగనెంత నుతిసేయ నీరజాక్షి
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 40

గీ॥ నీకుగలిగిన నిర్వచనీయమహిమ
దెలుపవశమౌనె వేనోళ్ళ చిలువకైన
నరుడనేనెంతదెల్పగా సరసిజాక్షి
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 41

గీ॥ సర్వతీర్థాభిగమనంబు సర్వవేద
శాస్త్రపఠనంబు నీజలస్పర్శమునకు
సమముగావనిదెల్ప నిజంబుదలప
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 42

గీ॥ నీవుదలచినయంతలో నిఖిలధాత్రి
జలమయముగాను నెగడునీసాంద్రకరుణ
గలిగియుండిన క్షేమంబు గలిగియుండు
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 43

గీ॥ ప్రళయకాలంబునందున జలధితోడ
గలసి యేకార్ణవముసేయ గలవునీవు
నీమహత్వంబు బొగడగా నెవరితరము
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 44

సీ॥ నెనరుగల్గిన భక్తుల నెంతయైన
బాగుసేయంగగలవు నీభవ్యకరుణ
జెందనిమనుష్యులకునెల్ల క్షేమమగునె
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 45

సీ॥ నిమిషమాత్రంబులోన నీనెనరుగలుగ
మండితాఖండసామ్రాజ్య మహిమగలుగు
లేకనాగ్రహమబ్బ నస్తోకబాధ
గలుగుసందేహమేల గంగాభవానీ॥ 46

సీ॥ స్తుతులచే ప్రియమొందుచు సూక్ష్మముగను
భక్తులవశంబుగానుండి వరములొసగి
పాలనమొనర్చుచుంటివి పరమసాధ్వి
ఘనతనొందినదివ్య గంగావానీ॥ 47

సీ॥ జలములకునెల్ల నీవధిష్ఠానదైవ
మగుటజలములు నీవశంబందునుండు
జలభయముబాపి రక్షించు జలజనయన
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 48

సీ॥ భూతజాలంబులొనరించు పాతకముల
బాపుటకుభూమియందున బరగితీవు
నన్ను కరుణింపువేగమె నలిననేత్రి
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 49

గీ॥ నిన్నునమ్మిన దాసుడనేను చిరుత
కోర్కెగలవాడనై నిన్నుకోరిదాని
దీర్పుమని వేడుకుంటిని దీర్పవలయు
ఘనతనొందినదివ్య గంగాభవాని॥ 50

గీ॥ ఎట్టివాంఛలనైన నీవెలమితోడ
దీర్పగలశక్తిగలిగుండి తిదిదలంప
చిరుతకోరికదీర్పుమీ సేవకుడను
ఘనతనొందినదివ్య గంగాభవాని॥ 51

గీ॥ త్రిపురసుందరినాకు ధాత్రినివిశేష
ప్రాపకంబనినమ్మిన వాడరెండు
కోరికలుమాత్రమెదీర్పు కోమలాంగి
ఘనతనొందినదివ్య గంగాభవాని॥ 52

గీ॥ రెండుకోర్కెలుకోరినేనుండినాడ
నీకె దెలుసును మొదటిదినిజముగాను
నిందుదెలుపుట కవసరమేమిలేదు
ఘనతనొందినదివ్య గంగాభవాని॥ 53

గీ॥ రెండవది యిప్పుడెల్పెద ప్రేమతోడ
ఇదియిపుడుదీర్పుమనుచుఘనెచ్ఛతోడ
నున్నవాడను సఫలత్వమొందజేయు
ఘనతనొందినదివ్య గంగాభవాని॥ 54

గీ॥ అరయభక్తులకిలలోన హార్ది శంబు
జలభయములేక స్వేచ్ఛగా మెలగుచుండు
జలభయము బాపిబ్రోవుము జలజనయన
ఘనతనొందినదివ్య గంగాభవానీ॥ 55

గీ॥ భక్తులందరునారీతి భయములేక
స్వేచ్ఛగావిహరింపగ జేసితీవు
నాకుమాత్రము నీకృపలేకయుండ
ఘనమగునటికుదివ్య గంగాభవానీ॥ 56

గీ॥ ధరనిదియగాక సర్వగండములనెల్ల
బారతోలంగనీకంతపరమశక్తి
గలుగుటకునాదిశక్తివై వెలయుచుంటి
గానరక్షించు దివ్యగంగాభవానీ॥ 57

గీ॥ విధివశంబున భయములు వెలయవచ్చు
నట్టివన్నియుబాపగా నాదిశక్తి
వైననీకు తృణప్రాయమనియెరుగుదు
గానరక్షించుదివ్య గంగాభవానీ॥ 58

గీ॥ నీదుకృపగల్గియుండగా నెట్టిభయము
లకును భయపడకుండుట న్యాయమరయ
జలభయంబేమిసేయును జలజనయన
గానరక్షించుదివ్య గంగాభవానీ॥ 59

గీ॥ సర్వశక్తిస్వరూపాదిశక్తివీవ
యనుచునమ్మికలలితా సహస్రనామ
ములను పారాయణముసేయ గలిగెనాకు
గాననాకోర్కెదీర్పు గంగాభవాని ॥ 60

గీ॥ భక్తవర్యులవాంఛలాసక్తితోడ
దీర్చుచుంటివియనుచును దెలిసెనాకు
భక్తులందరిలో ముఖ్యభక్తిపరుడ
గాన నాకోర్కెదీర్పు గంగాభవాని ॥ 61

గీ॥ నమ్మియున్నట్టిభక్తుడనగుటనేను
చనువుచే నొక్కిజెప్పంగసాహసించి
నాను మన్నించి నాకోర్కెఫ్రానియిపుడు
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని ॥ 62

గీ॥ కదలియిటురమ్మ దివ్యగంగాభవాని
యనికవీంద్రుడుప్రార్థింప వెనుకవాని
వాంఛదీర్చినదివ్యభవానివగుట
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని॥ 63

గీ॥ ఆకవీంద్రుడునీకు నెంతైనగాని
బంధువుడుగాడు భక్తుడు వ్రిబలముగను
నమ్మినటువంటిభక్తుడ నమ్మనేను
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని ॥ 64

గీ॥ నేనును కవీశ్వరుండనను నిజముగాను
నమ్మినామంబు పారాయణంబుసేయు
భక్తుడనుకృపజూడుము పరమసాధ్వి
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 65

గీ॥ నాదుకోర్కెలు రెండని న్యాయముగను
దెల్పితిని మొదటికోరిక తెలుసునీకు
రెండవదియును దెలుసును ప్రేమవెలయ
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 66

గీ॥ గౌతమమునీంద్రుతో నీవుకదలివచ్చి
లోకపాలన మొనరించి ప్రకటముగ
తాపసునికోర్కెదీర్చిన తల్లివగుట
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 67

గీ॥ మూడులోకంబులందున జూడనీకు
సాటిదైవములనుగాన సర్వశక్తి
గలుగునీకిది యంతటి కార్యమమ్మ
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 68

గీ॥ అంబ లోకంబులను నిమిషంబులోన
బాగుసేయుటకును లేక పాడుసేయ
దగినజననివి నాకోర్కెదలపదెంత
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 69

గీ॥ నిన్ను భువిలోకి రప్పింప నెవరుగలరు
ధరకు మునివెంటవచ్చిన దైవమీవు
గాన ప్రార్థించితిని నన్ను కరుణజూచి
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 70

గీ॥ తుంగ గంగాతరంగ సందోహ మలర
పొంగుచును ప్రజలకోర్కెలు పూర్ణకరుణ
నెప్పుడు సఫలంబు సేయంగ నీవె దిక్కు
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 71

గీ॥ భక్తవశ్యత నీదనిసూక్తిగలదు
భక్తుడను నేను ఎవ్యక్తవరములయిన
యుక్తమనియెంచి దయతోడ నొసగవలయు
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 72

గీ॥ గరుడ గంధర్వ సిద్ధాది సురలకెపుడు
వరములొసగుచు కాచితివమ్మ జనని
నరుడ నమ్మినభక్తుడ వరములొసగి
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 73

గీ॥ భోజనము లేక నెలయైన భువినిబ్రతుగ
వచ్చు దాహంబులేకున్న వక్కనిమిష
మైన తాళగజాలరుగాన వేగ.
కదలియిటురమ్ము దివ్యగంగాభవానీ॥ 74

సీ॥ పూర్ణకరుణారసంబుచే భువినినన్ను
భక్తవర్యులలో నొకవానిగాగ
దలపకను ముఖ్యభక్తునివలెను జూచి
కదలియిటురమ్మి దివ్యగంగాభవానీ॥ 75

సీ॥ జపతపాది సుకర్మలు జరపజాల
మూఢుడనునమ్మి భక్తుడపూర్ణకరుణ
దలచిరక్షింపవేనన్ను తప్పదికను
కదలియిటురమ్మి దివ్యగంగాభవానీ॥ 76

సీ॥ తప్పదని నొక్కి జెప్పుట తప్పించు
నేరమెన్నక రక్షించు నేనునీదు
నమ్మియున్నట్టి భక్తుడనయి పలికితి
కదలియిటురమ్మి దివ్యగంగాభవానీ॥ 77

సీ॥ భక్తవశ్యతనీదని సూక్తిగలిగి
భక్తుల ననేకులను నీవు బాగుజేసి
తనుచు నినువేడుకుంటిని వినయమునను
కదలియిటురమ్మి దివ్యగంగాభవానీ॥ 78

సీ॥ అరయ ధరలోనగల్గు చరాచరాది
సర్వభూతంబులెల్ల నీజలముదాగి
బ్రితుగగానేను నీముఖ్యభక్తునిగద
మనజలమొసంగవలదె గంగాభవానీ॥ 79

గీ॥ నేనొనర్చినతప్పుల నెన్నతరమె
యన్నియు క్షమించి రక్షించుకన్నతల్లి
యింతకన్నను నినువేడ నెందవాడ
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥

గీ॥ ధారుణిని తప్పుసేయనివారుగలరె
దలపనేనెంత నిల నరాధముడగానె
తప్పులన్నియు క్షమియింప దాతవీవె
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥

గీ॥ ఎన్నియపరాధములొనర్ప నన్నిదోసి
ప్రజలపాలించుటదినీకు వ్రతముగాదె
నేనొనర్చిన తప్పులనెంచకిపుడు
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥

గీ॥ దాసుడొనరించు తప్పులు దండమునను
పాయుననులోకవాదుక బలసియుండె
వేలకొలదిని దండముల్ బెట్టితిపుడు
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥

గీ॥ నిన్ను నెరనమ్మిదయగోరి యున్నవాడ
నాదుకోర్కెలు దీర్పగా నకటనీవె
గతి యితరదైవములవల్లగాదు నిజము
కదలియిటురమ్మ గంగాభవానీ॥

గీ॥ పర్వతంబులనెల్లను పగలగొట్టి
ధరణినిమ్నోన్నతములను సరకుగొనక
యరుగుదెంచిన నీకిదియంతదలప
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥ 85

గీ॥ పూర్వకాలంబునందున మునులుసురలు
నీకృపకుపాత్రులైరట నేనునరుడ
నైననమ్మిన భక్తుడైనటుల దలచి
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥ 86

గీ॥ నీమహాత్మ్యంబు పూర్తిగా నెరుగలేక
గంగ దైవంబు గాదను వెంగలులకు
నీప్రభావంబుజూపుము నిర్మలాత్మ
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥ 87

గీ॥ సర్వభక్తాళిలో నేను సర్వకాల
సర్వవిధముల పాలింపశక్తినీకు
గలదనుచు నమ్మియుంటిని జలజనేత్రి
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥ 88

గీ॥ భక్తభర్యులలోపల పరమభక్తి
పరులుమాత్రము నిన్ను సద్భావమందు
నిల్పి స్తోత్రంబుసేయుచు నిన్నుగూర్చి
గానమును సేయుచుందురు గంగాభవానీ॥ 89

గీ॥ నీదుకృపచేత తప్పక నాదుకోర్కె
సఫలమౌనని నెరనమ్మి జనులతోడ
బల్కితిని నన్ను నవమానపరచకిపుడు
కదలియిటురమ్మ దివ్యగంగాభని॥ 90

గీ॥ ప్రజలయాక్షేపణలకునన్ బాలుజేసి
భక్తుడను నన్ను పేక్షింభావ్యమగునె
గాన కరుణార్ద్రచిత్తము గలిగియిపుడు
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥ 91

గీ॥ హేళనముజేయు జనులకీవేళ భక్తి
భయము నాశ్చర్యవిశ్వాసభావమొదవ
నీమహత్త్వంబుజూపగా నెనరుగలిగి
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని॥ 92

గీ॥ భక్తులకు కోర్కెదీర్చుటవలనభువిని
నీప్రభావంబు మహిమయు నీదుకరుణ
తెల్లముగ ప్రజలకెల్లను దేటపడును
కదలియిటురమ్మ దివ్యగంగాభని॥ 93

గీ॥ వెనుకనె నీప్రభావంబు వెల్లడాయె
కొందరెరుగుదురేగాని యందరికిని
యెరుకసేయుటకై నీదుకరుణతోడ
కదలియిటురమ్మ దివ్యగంగాభవానీ॥ 94

గీ॥ నాదుప్రార్థనచేకొని న్యాయముగను
క్షమదలిర్పగ నఫలంబు శాయుకున్న
చిన్నబోయెదగాకేమి సేయగలను
గానరక్షించు దివ్యగంగాభవాని॥ 95

గీ॥ భూతపంచకమున మహాభూతమువయి
మూడులోకంబులనుగల భూతములకు
తృప్తిపాసాదులణగించుచుంటివీవు
గావు ననుబ్రోవుమమ్మ గంగాభవాని॥ 96

గీ॥ నీవెదిక్కనినమ్మిన నేనుభువిని
జీవనాధారమధురరుచిద్యజలము
లేకశ్రమజెందుచుండుటనీకుదగునె
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని॥ 97

గీ॥ కీర్తియుపకీర్తులను రెండమూర్తులుగను
పూర్తిగా గావ్యరచన విస్ఫూర్తినాకు
గలదుకీర్తినిజెందుము ఘనతమీర
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని॥ 98

గీ॥ కీర్తినొందుటమంచిది కేవలముగ
నీవురాకున్ననాకును నీకుమిగుల
అపయశముగల్గు విధిగానవహ్నిశంబు
గాన యిటురమ్మ దివ్యగంగాభవాని॥ 99

గీ॥ భక్తుడనునన్ను నపకీర్తిపాలుజేయ
నదియెన్నికును నపయశంబనగబరగు
యింతకంటెను నపకీర్తి యేదిన్నికు
గాన రక్షించు దివ్యగంగాభవాని॥ 100

గీ॥ యింతకాలంబునుండి నీవేమిజేసి
తనినయీమార్గమెరుగలేనైతిమమత
బుద్ధిహీనునిమన్నించి పూర్ణకరుణ
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని॥ 201

గీ॥ దీనుడను నాదుకోర్కెలు దీర్పుమనుచు
వివిధగతులను నేవేళవేగితిగద
యిత్తరినినీదు కరుణార్ద్రచిత్తమలర
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని॥ 102

గీ॥ మొదటికోరిక నెరవేర్చ ముదముతోడ
సమయమునుగాచి యుండుము సాంద్రకరుణ
రెండవదియిపుడిదిదీర్చ ప్రేమవెలయ
ఘనతనొందిన దివ్యగంగాభవాని॥ 103

గీ॥ సర్వకాలంబునను సర్వసమయములను
సర్వవిధముల మమ్మురక్షణముసేయ
నీవెదిక్కనినమ్మితి నిజముగాను
కదలియిటురమ్మ దివ్యగంగాభవాని॥ 104

గీ॥ భయముభక్తియు చనువును ప్రబలముగను
నీయడలనాకు గలిగుండనేర్చి నేర
కను పలుకులన్ని మన్నించి కరుణవెలయు
కదలియిటురమ్ము దివ్యగంగాభవాని॥ 105

గీ॥ పుత్రులొనరించు నేరముల్ పూర్ణకరుణ
తల్లి గణనను సేయదు దయదలిర్ప.
వారివలెనన్ను కాపాడవమ్మ జనని
కదలియిటురమ్ము దివ్యగంగాభవాని॥ 106

గీ॥ యింతగానొక్కబల్కితి నేనటంచు
ఆగ్రహము సేయబూనక ననుగ్రహంబు
జూపి కోర్కెలు సఫలంబు సేయవమ్మ
ఘనతనొందిన దివ్యగంగాభవాని॥ 107

గీ॥ ఆదిశక్తివి నీవననాదినుండి
మనమువాక్కును క్రియయును మహినినీదు
వశము జేసితినమ్మయో వనజనేత్రి
గాన రక్షించు దివ్యగంగాభవానీ॥ 108

గీ॥ ఎన్నివిధముల వేడిన నేమిఫలము
నీకరుణగల్గావలె లేకయున్న
అన్నియును వ్యర్థమవునమ్మ నన్ను తాంగి
గాన కరుణించుదివ్యగంగాభవానీ॥ 109

ఇది శ్రీమత్పైద్దాపుర

నివాస విశ్వేశ్వర కృపాసమా

సాదిత సంస్కృతాంధ్రోభయ భాషా

కవిత్వ రచనాసామర్థ్య (ఆసప్తపూరుషప్రాప్త

వత్సవయప్రభూత్తమ సద్గౌరవోచితులును) ఇత్యాది

బిరుదాంకిత చల్లాన్వయపయఃపారావార రాకాసుధాకరా

సస్థంభసూత్రి కౌండిన్యసగోత్రపవిత్ర (పగటిదివిటీబిరుదుపండి

తుండు) ఇత్యాది బిరుదాంకిత వేంకటకవీంద్రప్రపౌత్ర (పండి

తకవిరాడ్విభాసురుండు) ఇత్యాది బిరుదాంకిత రామ

కవిశ్రేష్ఠపౌత్ర హూణప్రభూత్తమదత్త (కవి

రాడ్బహాదరు) ఇత్యాది బిరుదాంకిత

కామకవిరాడ్బహాదరుపుత్ర వేంకట

రామనామధేయ ప్రణీతంబైన

గంగాభవానీ శతకము

సంపూర్ణము.

Sree Savitri Press, Cocanada.

ఈగ్రంథము దొరకును:—

మహారాజశ్రీ చల్లా వెంకటరామయ్యగారు,

దేవాలయపువీధి,

కాకినాడ, గోదావరిజిల్లా.